క్లుప్తంగా

7న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నాగారం : వర్ధమానుకోటలో ఈ నెల 7న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ విగ్రహ దాత, గ్రామ ఎంపీటీసీ-2 వడ్డే పరశురాములు కోరారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 7న వర్ధమానుకోటలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత, బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఈదుల కిరణ్, ఈదుల అరుణ రమేష్, జయమ్మ, కడియం రమేష్, శేఖర్, మల్లేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టు దుకాణాల వేలం మళ్లీ నిర్వహించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర వద్ద ఏర్పాటు చేసే దుకాణాలకు నిర్వహించిన వేలం రద్దు చేసి మళ్లీ వేలం పాట నిర్వహించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ డిమాండ్ చేశారు. గురువారం జన సమితి పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌కు వినతిపత్రం అందించారు. అవకతవకలు, అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలతో వ్యాపారస్తులు స్వేచ్ఛగా వేలంపాటలో పాల్గొనలేకపోయారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఒక మాఫియాలా వ్యవహరించి తక్కువ ధరకు వేలం దక్కించుకుని రెట్టింపు ధరకు స్థానికేతరులకు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్య, ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్‌గౌడ్, యువజన నాయకులు యాకూబ్ రెడ్డి, పార్టీ నాయకులు నెమ్మాది చినభిక్షం పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ


చివ్వెంల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సూర్యాపేట జెడ్పీ సీఈఓ జి.సురేష్ గురువార ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలను ఎంపీడీఓ లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టి.గోపి, సూపరింటెండెంట్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌నాయుడు, టైపిస్ట్ మల్లేష్, సీసీ నాగేశ్వర్‌రావు, జూనియర్ అసిస్టెంట్‌లు ప్రియాంక, దిలీప్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

సూర్యాపేటటౌన్ : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్‌కు చెందిన 17 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల చైర్మన్ గుండా హరినారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

అర్వపల్లి : కొమ్మాల గ్రామంలో గంగదేవమ్మ ఆలయం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ఆ భూమిని తిరిగి దేవాలయానికి కేటాయించాలని గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడారు. ప్రతిఏటా ఆలయ ఉత్సవాల సందర్భంగా చుట్టూ ఉన్న స్థలంలో బండ్లు, గంపల ఊరేగింపు, దేవతకు ఉత్సవాలు జరిపే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కానీ ఈ ఆలయ భూమిని ఓ ప్రైవేట్ వ్యక్తి తన పేర అక్రమంగా పట్టా చేయించుకున్నాడని ఆరోపించారు. ఈ విషయమై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అలాగే హైకోర్టును కూడా ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ధర్నా అనంతరం తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెద్దగొల్ల వీరయ్య, బడుగుల సోమయ్య, బయ్య గంగయ్య, కుంటిగొర్ల శ్రీనివాస్, జడ మహేష్, వీరస్వామి, మల్లయ్య, కె.లింగయ్య, బి.లింగ య్య, ఉమేష్, జి.లింగయ్య, కె.వీరస్వామి, బి.వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.



తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న యాదవసంఘం నాయకులు

రూ.5కోట్లతో ఆదర్శవంతంగా ఆటోనగర్



సూర్యాపేట : మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన కార్మికులు



చివ్వెంల : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : దేశానికే ఆదర్శవంతంగా నిలిచేలా సూర్యాపేట పట్టణంలో రూ.5కోట్లతో ఆటోనగర్ నిర్మాణం చేపట్టనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆటోనగర్ సంబంధిత అన్ని యూనియన్ల ప్రతినిధులు సూర్యాపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని దురాజ్‌పల్లి సమీపంలో ఆటోనగర్ నిర్మాణాన్ని చేపట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. విశాలంగా ఉండేలా దీనికోసం స్థలం సేకరించినట్లు వెల్లడించారు. ఈ అధునాతన సౌకర్యాలతో కూడిన ఆటోనగర్‌ను నిర్మించేందుకు ఈ ప్రాంతం సౌకర్యవంతంగా ఉన్నట్లు చెప్పారు. ఇందులో విశాలవంతమైన రోడ్లు, షెడ్ల నిర్మాణ పనులు అతి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రి సలహా మేరకు ఆటోనగర్ అనుబంధ కార్మికులు దురాజ్‌పల్లిలో గల స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో లారీ మెకానిక్స్ జానీ, లింగయ్య, లక్ష్మయ్య, శ్రీను, సైదాచారి, ట్రాక్టర్ మెకానిక్ లు నాగిరెడ్డి, ఆదినారాయణ, మహేష్, శ్రీనివాస్ రావు, కారు మెకానిక్‌లు సోమ్లా నాయక్, కరీం, రాంబాబు, టైరు మెకానిక్‌లు పెద్ది బాలకృష్ణ గౌడ్, బాబా, డేవిడ్, జమాల్, ఫరీద్, వెంకన్న, ఆటో మెకానిక్‌లు వెంకన్న, పెద్ద గణేష్, నరేందర్, ఉపేందర్, టింకర్స్ సలీం, ఖాసీం, మల్లయ్య తదితరులు ఉన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

చివ్వెంల : దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం కుడకుడ గ్రామంలో వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మోదీ దేశ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీవన్ రెడ్డి, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన పులుగుజ్జ నగేష్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గురువారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్ రావు, జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ. రజాక్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్ రావు, బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ బాధ్యులు గొడిచెర్ల సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుంభం మహేష్, మల్యాల నర్సయ్య, రమేష్, శ్రీను రాజేష్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల దరఖాస్తుల పరిశీలన



నాగారం : వర్ధమానుకోట గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్



పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి, వర్ధమానుకోట గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో స్థానిక తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ గురువారం డబుల్‌బెడ్ రూం ఇళ్ల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డి.కొత్తపల్లిలో 75 ఇళ్లకు గాను 260 దరఖాస్తులు రాగా వాటిలో రెండు దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, వర్ధమానుకోటలో 50 ఇళ్లకుగాను 158 దరఖాస్తులు రాగా వాటిలో మూడు తిరస్కరించబడ్డాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యారాల నర్సింహారెడ్డి, బోయిని శోభలింగమల్లు, ఎంపీటీసీలు ఈరేటి స్వప్నఅంజయ్య, వడ్డే పరశురాములు, ఉపసర్పంచ్ ఈదుల కిరణ్, ఆర్ఐ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, కార్యదర్శులు కొమ్ము అరుణ్, చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది అనిత, స్వరూప, రాజు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల పంపిణీ ప్రక్రియలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లాలునాయక్ మాట్లాడారు. గ్రామంలో 65 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు గాను 262 మంది దరఖాస్తులు చేసుకున్నారని, దరఖాస్తుదారుల పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు. 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నలుగురు అధికారులు గ్రామంలో దరఖాస్తులపై విచారణ చేయనున్నారని, దరఖాస్తుదారులు అధికారులకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. సర్పంచ్ సానబోయిన రజిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఉమ, ఉపసర్పంచ్ అవిరె పద్మ, ఎంపీటీసీ దామిడి మంజుల, ఆర్ఐలు అంజయ్య, రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల నుంచి లబ్ధిదారుల గుర్తింపు కోసం అధికారులు గురువారం గ్రామసభ నిర్వహించారు. చీదెళ్ల గ్రామంలో నిర్మించిన 125ఇళ్లకు 376మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 317మందిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు స్పెషల్ అధికారి రామారావునాయక్ తెలిపారు. గ్రామంలో నేటి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు అర్హులను క్షేత్రస్థాయిలో గుర్తించడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజయ్, గుర్రం అమృతారెడ్డి, ఆర్ఐ మట్టయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు కోసం అధికారులు గురువారం గ్రామసభ నిర్వహించారు. చిల్పకుంట్లలో నిర్మించిన 30ఇళ్ల కోసం 165మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 140మందిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు స్పెషల్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. 140మందిలో నిజమైన అర్హులను క్షేత్రస్థాయిలో గుర్తించడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, వారి విచారణ అనంతరం అర్హులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్, ఉప సర్పంచ్ జటంగి వీరమల్లు, ఆర్ఐ దేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



తిరుమలగిరిలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు



భానుపురి : క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ట్రెజరీ అధికారి, తదితరులు



భానుపురి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

తిరుమలగిరి : టీఎస్‌యూటీఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్.సోమయ్య మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీఎల్ఎస్.చారి, మారయ్య, ఎస్.సోమయ్య, ఎల్లయ్య, మహేష్, వెంకన్న, సైదులు, శ్రీనివాస్, రవిబాబు, నరేష్, హుస్సేన్, రహీం, నాగార్జున, వెంకటాద్రి పాల్గొన్నారు.

రిటైర్డు ఉద్యోగుల ఆధ్వర్యంలో..

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు వెంటనే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వంతో సమానంగా డీఆర్ ప్రకటించాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు జి.సుదర్శన్‌రావు, కార్యదర్శి బి.నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం తిరుమలగిరిలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎం.పద్మారెడ్డి, కె.వెంకట్‌రెడ్డి, కృష్ణమాచారి, మల్ల య్య, సత్తిరెడ్డి, దామోదరాచారి, అమృతారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం 2023 సంవత్సర డైరీని సంఘం మండల కార్యాలయంలో జిల్లా ట్రెజరీ అధికారి రవికుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు, కోశాధికారి జి. సోమయ్య, జీవీ, కొండేటి రవీందర్ రెడ్డి, కే.సురేందర్ రెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మున్నూరు కాపుల కోసం రూ.వెయ్యి కోట్లతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్ అన్నారు. గురువారం పట్టణంలో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా యూత్ అధ్యక్షుడు నల్లగుంట్ల సందీప్, పట్టణ అధ్యక్షుడు దేగల రమేష్ నాయుడు, దంతాల వీరయ్య, ఉప్పు శ్రీనివాస్, రామసాని శ్రీనివాస్ నాయుడు, రమసాని రమేష్ నాయుడు, ఎలిమినేటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

సూర్యాపేటటౌన్ : అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ మాట్లాడారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై తమ సంఘం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, సైదులు, గుండాల సందీప్, తగుళ్ల జనార్దన్, కరుణాకర్, సంతోష్, దినేష్, అశోక్, ప్రశాంత్, దయాకర్ పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

అర్వపల్లి : ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పగిళ్ల సైదులు, జిల్లా మహిళా నాయకురాలు తీగల పూలన్ కోరారు. గురువారం అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో టీపీటీఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దబ్బేటి యాదగిరి, తాడూరి శ్రీనివాస్, ఇన్‌చార్జ్ హెచ్ఎం సైరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యాయులు ఎ.శ్రీధర్, గురుప్రసాద్, గోపాల్, ముత్యం ఉమ పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ ఓటరు జాబితాను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 2,35,349 మంది ఓటర్లుగా నమోదై ఉన్నట్లు తెలిపారు. వీరిలో 1,18,600 పురుషులు, 1,16,744 మహిళా ఓటర్లు, 5 ఇతరులు ఉన్నట్లు తెలిపారు. గతేడాది కంటే 644 మంది ఓటర్లు తగ్గినట్లు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లింగవివక్ష నిర్మూలనపై అవగాహన

నూతనకల్ : సమాజంలో లింగవివక్షను నిర్మూలించి సమానత్వాన్ని పెంపొందించాలని ఎంవీఎఫ్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లింగవివక్ష నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలబాలికలకు విద్యలో సమాన అవకాశాన్ని కల్పించా లని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శివరాత్రి వెంకన్న, ఉపాధ్యాయులు ఎస్‌కే.షాబుద్దీన్, ఇరుగు సోమయ్య, రజిత, జయ, అవిలయ్య, రాధిక పాల్గొన్నారు.

మన ఊరు-మనబడి పనుల పరిశీలన

చివ్వెంల : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మన ఊరు-మనబడి పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్‌రావు, హెచ్ఎంలు కళారాణి, తీకుళ్ల సాయిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట, కందగట్ల, ఏపూర్ గ్రామాల్లో మనబడి మన ఊరు పథకంలో కొనసాగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మనబడి మన ఊరు స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్, మండల విద్యాధికారి ధారాసింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పన్నాల అలివేలు, ముద్దం శేషమ్మ, సానబోయిన రజిత, సుధాకర్, ఎంపీటీసీ మంజుల, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, రామాంజనేయులు, శ్రీదేవి, జఫార్ అలీ తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంలలోని ప్రాథమిక పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న డీఈఓ అశోక్

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో రూ.59లక్షలతో జరుగుతున్న మన ఊరు-మన బడి పనులను గురువారం నాగారం సబ్ డివిజన్ పీఆర్ డీఈఈ గుర్రం కొండయ్య, మండల ఏఈఈ సాగర్ల అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యుదీకరణ పనులు పూర్తయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్లా ప్రసాద్, బైరబోయిన రామలింగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ అరిగె నాగరాజు పాల్గొన్నారు.

గోదావరి జలాలను పునరుద్ధరించాలి

అర్వపల్లి : గోదావరి జలాలను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల సీని యర్ నాయకుడు బైరబోయిన నాగయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 8వరకు గోదావరి జలాలు రావాల్సి ఉండగా రెండు రోజులపాటు వదిలి వెంటనే నిలిపివేయడం తగదన్నారు. ఈ నీటిపై ఆధారపడి వేలాదిమంది రైతులు నాట్లు వేయడానికి సిద్ధం చేసుకున్నారని తెలిపారు. ఒక్కసారిగా అధికారులు నీటిని నిలిపివేయడంతో రైతులు నష్టపోతున్నారని చెప్పా రు. నీటిని పునరుద్ధరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

చిన్నారులకు ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న కడియం పరమేశ్వర్

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల మహేష్ కుమార్తెలు మౌనిక, అనిత గత కొంత కాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, హైకోర్టు అడ్వకేట్ కడియం పరమేశ్వర్ గురువారం వైద్య చికిత్స (రక్తమార్పిడి) నిమిత్తం చిన్నారులకు తక్షణ సహాయం కింద రూ.7,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి చిరంజీవి, చిప్పలపల్లి మల్లేష్, ఆకారపు మధు, చిప్పలపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన అంతమొందించాలి



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

అర్వపల్లి : రాష్ట్రంలో బీఆర్ఎస్ కుటుంబ పాలనను ప్రజలు అంతమొందించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, తుంగతుర్తి నియోజకవర్గ పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. గురువారం అర్వపల్లిలో జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న బూత్ కమిటీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్ సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో బూత్ కమిటీ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిళ్ల శంకర్, పాక వీరేష్‌యాదవ్, కె.వెంకటేశ్వర్లు, ఎం.చిరంజీవి, కూర శంకర్, మారపాక రాములు, అంగోత్ శ్రీనివాస్‌నాయక్, జిన్న అశ్విన్, బుర్ర జనార్దన్, బైరబోయిన నాగయ్య, రామ్మల్లు, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : ఈ నెల 7న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజకవర్గ పోలింగ్ బూత్ లెవల్ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ సూర్యాపేట నియోజకవర్గ పాలక్, మాజీ శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన సూర్యాపేట నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్ మీటింగ్ ద్వారా పోలింగ్ బూత్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారని, పార్టీ బలోపేతం కోసం దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబమే బాగుపడింది

తుంగతుర్తి : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ పాలక్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు నివాసంలో జరిగిన తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 7న అర్వపల్లిలో నిర్వహించే వర్చువల్ మీటింగ్ ద్వారా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బూత్‌కమిటీ సభ్యులతో మాట్లాడుతారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు కాప రవి, మల్లేపాక సాయిబాబు, లక్ష్మారెడ్డి, మహేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి




వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో మురికి కాల్వల నిర్మాణం లేకపోవడం వల్ల వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయని అన్నారు. కోతులు, పందుల బెడద ఎక్కువైందని ఆరోపించారు. వీధి లైట్లు సరిగా వెలగడం లేదని తెలిపారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, దానయ్య, హఫీజ్, విశ్వేశ్వర్, మల్లయ్య, సాయి, నర్సింహ, రవి, వంశీ, ఉపేందర్, నాగేందర్ పాల్గొన్నారు.

జాతరలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం

సూర్యాపేట : ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు జరిగే లింగమంతుల స్వామి జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో కమిషనర్ పెడబల్లి రామానుజులరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఏర్పాట్ల కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. జాతర నిర్వహణ నిమిత్తం మున్సిపాలిటీ నుంచి పారిశుద్ధ్యం, నీటి సరఫరా, లైటింగ్, మరుగుదొడ్ల నిర్వహణ, టాయిలెట్స్ నిర్మాణం ఇతరత్ర పనులు చేయించేందుకు రూ.1.73 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా చేపట్టాల్సిన పనులపై కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ పెడబల్లి రామానుజులరెడ్డి, ఈఈ ప్రసాద్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు అంగిరేకుల రాజశ్రీ, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, మడపల్లి విక్రమ్, తాహేర్ జహీర్, యాదగిరిగౌడ్, రవి, శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నర్సరీ పనుల పరిశీలన

సూర్యాపేట రూరల్ : 8వ విడత హరితహారంలో నాటేందుకు నర్సరీల్లో మొక్కలు పెంచి సి ద్ధం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అధి కారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని టేకుమట్లలో నర్సరీ పనులను పరిశీ లించి మాట్లాడారు. నర్సరీల్లో మొక్కలు పెంచడానికి నల్ల సంచుల్లో మంచి మట్టి నింపాలన్నారు. నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పిండిగ నాగేందర్, పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా జగదీష్

నూతనకల్ : నూతనకల్ మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడిగా వెంకెపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి జగదీష్‌ను నియమించినట్లు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చింతకుంట్ల చింతయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నియామకపత్రాన్ని అందజేశారు. అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షుడిగా పోలెబోయిన సందీప్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా నామాల అంజి, కార్యదర్శిగా చిప్పలపెల్లి మహేష్, కోశాధికారిగా మందా సైదులును నియమించినట్లు తెలిపారు.

నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌గా సైదులు

ఆత్మకూరు (ఎస్) : శ్రేయోభిలా షి సేవా ట్రస్ట్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌గా మండల పరిధి లోని నిమ్మికల్ గ్రామానికి చెందిన మేకల సైదులు నియమి తులయ్యారు. ఈ మేరకు గురువారం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణు జగతి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.

సంక్షిప్తంగా..

మహాసభల పోస్టర్ విడుదల



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు


దురాజ్‌పల్లి : ఈ నెల 11న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంట నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు జాని బేగం, అరుణ, కలమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టీ షర్ట్‌ల పంపిణీ

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని మంత్రి దత్తత గ్రామమైన ఏపూరులో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తండ్రి జ్ఞాపకార్థం హైస్కూల్లో విద్యార్థులకు గురువారం కబడ్డీ టీషర్ట్‌లు బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అవిరే పద్మ, చైర్మన్‌లు వరికుప్పల మధుసూదన్, బందు మల్లయ్య, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

పెన్‌పహాడ్ : తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో మన ఊరు-మనబడి పథకంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎంఈఓ నకిరేకంటి రవి సభ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉందని వైద్యాధికారి స్రవంతి తెలిపారు. చీదెళ్లలో శ్మశాన వాటికకు ప్రహరీ లేకపోవడంతో అందులో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోయిందని ఎంపీటీసీ సభ్యుడు జూలకంటి వెంకట్‌రెడ్డి సభదృష్టికి తీసుకువచ్చారు. అనంతారంలోని ఆవుల చెరువు అలుగు వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరించాలని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సభలో కో రారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం